# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

ఆదివారం 17 మార్చి 2024

సంపుటి.01 సంచిక.214


# కవిత అరెస్టు ఎన్నికల స్టంట్..

దిల్లీ మద్యం కుంభకోణం టీవీ సీరియల్‌లా సాగుతోందని, ఎన్నికల షెడ్యూల్‌కు 24 గంటల ముందు కవితను అరెస్టు చేయడం ఎలక్షన్ స్టంట్ అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

సానుభూతితో భారాస, అరెస్టుతో భాజపా ఓట్లు కొల్లగొట్టాలని చూస్తున్నాయి

లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను దెబ్బతీయడానికే ఈ డ్రామాలు

సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు

మొదట ఈడీ వస్తుంది... తర్వాత మోదీ వస్తారని గతంలో ఎప్పుడూ అనుకునేవారు. శుక్రవారం మాత్రం ఈడీ అధికారులు, మోదీ ఒకేరోజు తెలంగాణకు వచ్చారు. కవిత అరెస్టుపై ఆయనకు పూర్తి సమాచారం ఉన్నా మల్కాజిగిరి రోడ్‌షోలో దానిపై ఒక్క మాటా మాట్లాడలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం 3 నెలలు కూడా మనుగడ సాగించదని తొలుత భారాస నాయకులు చెప్పారు. భాజపా నేతలు కూడా పార్లమెంటు ఎన్నికల తర్వాత ఈ ప్రభుత్వం పడిపోతుందని అన్నారు. ఈ రెండు పార్టీలు కలిసి మా ప్రభుత్వంపై కుట్ర చేస్తే తప్ప వారు అనుకున్నది జరగదు. ఇద్దరూ ఒకే రకమైన రాగం ఆలపిస్తుంటే మేం చూస్తూ ఊరుకుంటామా?నియోజకవర్గాల్లో సమస్యలపై మాట్లాడేందుకు నన్ను కలవడానికి వస్తున్న భారాస ఎమ్మెల్యేలు స్పష్టంగా నాతో ఒక విషయం చెప్తున్నారు. భారాస, భాజపా కలిసిపోతున్నాయని, త్వరలో ఈ రెండింటి ప్రభుత్వం వస్తుందని చెప్తూ కొందరికి మంత్రి పదవులు కూడా భారాస ఆఫర్ చేస్తోందని వారు నాకు తెలియజేస్తున్నారు.

2 లో

-సీఎం రేవంత్‌రెడ్డి



## లిక్కర్ స్కామ్‌లో కవితకు మరో షాక్

### భరత్ అనిల్, పిఆర్వోలకు ఇడి నోటీసులు



**న్యూఢిల్లీ :**ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్ట్ అయిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు అన్నీ ఎదురు దెబ్బలే తగులుతున్నాయి! శుక్రవారం నాడు సోదాలు అని చెప్పి ఈడీ, ఐటీ రంగంలోకి దిగడం.. సడన్‌గా అరెస్ట్ చేయడం.. రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపరచగా ఈడీ కస్టడీకి ఇవ్వడం.. ఈ వరుస షాకులతో సతమతమవుతున్న కవితకు ఇడి మరో ట్విస్ట్ ఇచ్చింది. కవిత భర్త అనిల్ , కవిత పీఆర్వో రాజేష్‌తో సహా మరో ముగ్గురికి ఈడీ నోటీసులు జారీ చేసింది. సోమవారం నాడు వీరంతా విచారణకు హాజరు కావాల్సిందేనని నోటీసుల్లో ఈడీ ఆదేశించింది. ఇప్పటికే ఈ ఐదుగురికి సంబంధించిన ఫోన్లను ఈడీ అధికారులు సీజ్ చేశారు. విచారణకు వెళ్తే పరిస్థితేంటి..? అని నోటీసులు అందుకున్న కవిత భర్త కంగారు పడుతున్నట్లుగా తెలుస్తోంది. ఇప్పటికే కస్టడీ రిపోర్టులో.. లిక్కర్ స్కామ్‌లో ప్రధాన సూత్రధారుల్లో కవిత ఒకరని.. స్కామ్‌లో కవిత కుట్రదారు, లబ్దిదారు అని ఈడీ తేల్చేసింది. దీంతో ఈ పరిస్థితుల్లో కవిత భర్త విచారణకు వెళ్తే ఎలా ఉంటుంది..? అని న్యాయ నిపుణులతో చర్చించే పనిలో ఉన్నారట. ఇప్పటికే ఫోన్లు సీజ్ చేసిన ఈడీ కీలక సమాచారమే సేకరించిందని ఢిల్లీ వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు.. ఢిల్లీ వేదికగా చెల్లి కోసం న్యాయ పోరాటం చేసేందుకు మాజీ మంత్రి కేటీఆర్ సన్నాహాలు చేస్తున్నారు. ప్రస్తుతం అనిల్ కూడా ఢిల్లీలోనే ఉన్నారు. ఈ టైమ్‌లోనే ఇలా కవిత భర్తకు నోటీసులు రావడంతో గులాబీ పార్టీలో గుబులు మొదలైంది. అనిల్‌ను వరుసగా రెండ్రోజులపాటు ఈడీ అధికారులు విచారణ చేస్తారని.. అరెస్ట్ కూడా చేసే అవకాశాలు మెండుగా ఉన్నాయని ప్రచారం గట్టిగానే జరుగుతోంది.

## నిఘా విస్తృతం చేయండి



'రాష్ట్రవ్యాప్తంగా నిఘా విస్తృతం చేయాలి. రాష్ట్ర సరిహద్దులు మొదలు అన్ని జిల్లా సరిహద్దుల వద్ద చెక్‌పోస్టులు ఏర్పాటు చేయాలి. నిబంధనలకు విరుద్ధంగా నగదు, మద్యం తరలింపు, నిల్వలపై నిఘా పెంచాలి' అని కేంద్ర ఎన్నికల సంఘం తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ స్పష్టం చేశారు.

## భారాస, కాంగ్రెస్ మధ్య తెలంగాణ నలిగిపోయింది

కేంద్రంలో భాజపా మూడోసారి గెలవాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు.





**నాగర్‌కర్నూల్:** కేంద్రంలో వరుసగా మూడోసారి భాజపా గెలవాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. నాగర్‌కర్నూల్‌లో నిర్వహించిన పార్టీ బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. భారాస పట్ల ప్రజలు తమ కోపాన్ని అసెంబ్లీ ఎన్నికల్లో చూపారని చెప్పారు. "పదేళ్లుగా తెలంగాణ ప్రజల కలలను భారాస, కాంగ్రెస్ చిదిమేశాయి. ఇన్నేళ్లు భారాస అవినీతికి పాల్పడితే ఇప్పుడు తమ వంతు వచ్చిందని కాంగ్రెస్ భావిస్తోంది. భారాస, కాంగ్రెస్ అనే రెండు విసుర్రాళ్ల మధ్య తెలంగాణ నలిగిపోయింది. రాష్ట్రాన్ని నాశనం చేసేందుకు కాంగ్రెస్‌కు ఈ ఐదేళ్లు చాలు" అని ప్రధాని దుయ్యబట్టారు."భాజపాను గెలిపించండి.. మీ ఆకాంక్షలను నేరవేరుస్తాం. మీ అభివృద్ధి కోసం నేను రాత్రి, పగలూ పనిచేస్తాను. నిన్న మల్కాజిగిరిలో ప్రజలు వీధుల్లో బారులు తీరి మద్దతు తెలిపారు. మా పార్టీ ఎంపీలను భారీ సంఖ్యలో గెలిపిస్తే అప్పుడు కాంగ్రెస్ ఆటలు సాగవు. ఆ పార్టీ 'గరీబీ హఠావో' అని దశాబ్దాల క్రితమే నినాదం ఇచ్చింది.

## షెడ్యూలు విడుదలతో రాష్ట్రంలో రాజకీయ వేడి

శాసనసభ ఎన్నికల్లో సాధించిన విజయంతో లోక్‌సభ ఎన్నికల్లోనూ మెజార్టీ స్థానాలు సాధించాలని కాంగ్రెస్.. లోక్‌సభ ఎన్నికల్లో అత్యధిక చోట్ల గెలుపొందడం ద్వారా గత ఎన్నికల్లో ఓటమి తాత్కాలికమేనని నిరూపించుకోవడానికి

భారాస..రాష్ట్రంలో కాంగ్రెస్, భారాస, భాజపాల త్రిముఖ పోటీ







**హైదరాబాద్:** శాసనసభ ఎన్నికల్లో సాధించిన విజయంతో లోక్‌సభ ఎన్నికల్లోనూ మెజార్టీ స్థానాలు సాధించాలని కాంగ్రెస్.. లోక్‌సభ ఎన్నికల్లో అత్యధిక చోట్ల గెలుపొందడం ద్వారా గత ఎన్నికల్లో ఓటమి తాత్కాలికమేనని నిరూపించుకోవడానికి భారాస.. సీట్లు, ఓట్లలో ఆధిక్యత సాధించి రాష్ట్రంలో కాంగ్రెస్‌కు తామే ప్రత్యామ్నాయమని నిరూపించుకోవడానికి భాజపా.. రాష్ట్రంలో మూడు పార్టీలూ తీవ్రంగా పోటీపడనున్నాయి. లోక్‌సభ ఎన్నికల నగారా మోగడంతో వ్యూహాలకు మరింత పదును పెట్టనున్నాయి. తెలంగాణలోని 17 లోక్‌సభ నియోజకవర్గాలకు గాను కాంగ్రెస్ నాలుగు స్థానాలకు మాత్రమే ఇప్పటివరకు అభ్యర్థులను ప్రకటించింది. భాజపా రెండు మినహా అన్నింటికీ ప్రకటించింది.

అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చవిచూసిన భారాస.. 11 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్లపరంగా ఆధిక్యత సాధించని సెగ్మెంట్లున్న లోక్‌సభ స్థానాల్లో బలమైన అభ్యర్థులను రంగంలోకి దించేందుకు కాంగ్రెస్ కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగా కొన్ని నియోజకవర్గాల్లో భారాస నాయకులను చేర్చుకోవడానికి ప్రయత్నిస్తోంది. మరోవైపు, భాజపా ఇప్పటికే భారాస నుంచి చేరిన నాయకులకు అభ్యర్థుల ఎంపికలో పెద్దపీట వేసింది.

**తాజా అసెంబ్లీ ఎన్నికలను పరిశీలిస్తే..**

గత ఏడాది ఆఖరులో జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను విశ్లేషిస్తే.. 17 లోక్‌సభ స్థానాలకు గాను హైదరాబాద్ పరిధిలో ఎంఐఎంకు, తొమ్మిదిచోట్ల కాంగ్రెస్‌కు, ఏడుచోట్ల భారాసకు ఆధిక్యత లభించింది. నాలుగు సిటింగ్ ఎంపీలున్న భాజపాకు ఎక్కడా మెజారిటీ రాలేదు. కరీంనగర్, సికింద్రాబాద్, నిజామాబాద్ లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలో మూడో స్థానంలో, ఆదిలాబాద్‌లో రెండో స్థానంలో నిలిచింది. భారాసకు ఏడు లోక్‌సభ స్థానాల పరిధిలో ఆధిక్యత వచ్చినా.. మూడుచోట్ల మాత్రమే మెజార్టీ ఎక్కువగా ఉంది.

# ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ అక్రమం

**హైదరాబాద్:** బిఆర్ఎస్ చీఫ్, మాజీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ కూతురు, బిఆర్ఎస్ ఎంఎల్సీ కల్వకుంట్ల కవితని మోడీ ప్రభుత్వం ఈడీనీ అడ్డంపెట్టుకొని చేసిన అక్రమ అరెస్ట్ అని బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వ్యాఖ్యానించారు. దీన్ని బీఎస్పీ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నదని పేర్కొన్నారు. కెసిఆర్ తెలంగాణలో బిజెపి కుటిల ఎత్తుగడలకు తలొగ్గకుండా, విశాల తెలంగాణ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని వారితో ఎన్నికల పొత్తుకు సమ్మతించకుండా, అదేస్థాయిలో ఉన్న బిజెపి-కాంగ్రెస్ వ్యతిరేక లౌకిక జాతీయ పార్టీ అయిన బీఎస్పీ తో పొత్తుకు చేతులు కలిపిన కొన్ని గంటల్లోనే మోడీ బ్లాక్మెయిల్ పాలిటిక్స్ కు తెర తీశాడని ఆయన ఆరోపించారు. ఇది ముమ్మాటికీ అప్రజాస్వామికం. ఇది తెలంగాణ ప్రజల ఆత్మగౌరవంపై దెబ్బకొట్టడం తప్ప మరొకటి కాదన్నారు. ఇలాంటి అక్రమ అరెస్ట్ ల తో అదిరేది బెదిరేది లేదని హెచ్చరించారు. బెదిరితే తెలంగాణ వచ్చేది కాదన్నారు. ఈ దుశ్చర్య కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వాలను నడుపుతున్న బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కుదుర్చుకున్న లోపాయకారి ఒప్పందంలో భాగమేనని ఆయన వెల్లడించారు. ఈడీతో బిజెపి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు చేయించిన ఈ అక్రమ అరెస్ట్ ను తమ ఆత్మగౌరవంపై జరిగిన దాడిగా భావించి ఈ రెండు దోపీడీ దొంగల పార్టీలకు రేపు జరగబోతున్న భారత పార్లమెంట్ ఎన్నికల్లో తిరగబడి ప్రజలు తగిన బుద్ధి చెప్పబోతున్నారని ప్రవీణ్ కుమార్ తెలిపారు. దేశంలో మోడి పాలన నాటి నాజీల నియంతృత్వం కన్నా ఘోరంగా ఉందని మండిపడ్డారు. మొన్న ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి సిసోడియా, నిన్న హేమంత్ సోరెన్, నేడు కల్వకుంట్ల కవిత, రేపు నువ్వో నేనో అన్నారు. అందుకే తెలంగాణ సమాజం, యావత్తు దేశం బీజేపీ-కాంగ్రెసులను తక్షణమే తిరస్కరించాల్సిన అవసరం ఉందని ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. అయితే బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అరెస్టును ఖండిస్తూ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కవితకు ముడుపులు ముట్టినట్లు ఈడీ వద్ద సాక్ష్యాలున్న ఎందుకు అరెస్టు చేయడం లేదని ప్రవీణ్ కుమార్ 2023లో ట్వీట్ చేసినట్లు కాంగ్రెస్ ఫ్యాన్స్ గుర్తుచేస్తున్నారు. బిజెపితో కెసిఆర్ చీకటి ఒప్పదం కుదుర్చుకున్నారని ఆరోపించినట్లు చెబుతున్నారు. ఇప్పుడు బిఆర్ఎస్ తో పొత్తు పెట్టుకోగానే అరెస్టును ఖండిస్తారా అంటూ ప్రశ్నిస్తున్నారు. పొత్తుతో ప్రవీణ్ భావజాలం మారిందని విమర్శలు గుప్పించారు.

# ఇడి సమన్లపై కోర్టుకు కేజ్రీవాల్

## బెయిల్ మంజూరు చేసిన రౌస్ అవెన్యూకోర్టు

**న్యూఢిల్లీ:** ఢిల్లీ మద్యం కేసులో ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ కు బెయిల్ మంజూరు అయింది. ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ సమన్ల కేసులో ముఖ్యమంత్రి కేజ్రీవాల్ శనివారం దేశ రాజధానిలోని కోర్టుకు హాజరయ్యారు. నగరంలోని రౌస్ అవెన్యూ కోర్టు అతనికి బెయిల్ మంజూరు చేసింది. రూ. లక్ష పూచీకత్తు, రూ. 15 వేల బాండ్ సమర్పించాలని కోర్టు ఆదేశించింది. ఈ కేసుకు సంబంధించి కేజ్రీవాల్ కోర్టుకు హాజరుకావడం ఇదే తొలిసారి. చివరి విచారణలో, అతను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టుకు హాజరయ్యారు. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో విచారణలో పాల్గొనాలని తమ సమన్లను ధిక్కరించినందుకు కేజ్రీవాల్పై ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ రెండు ఫిర్యాదులు దాఖలు చేసింది. మద్యం కుంభకోణం కేసులో దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ శనివారం కోర్టు ముందు హాజరయ్యారు. ఈ కేసులో ఆయనకు బెయిల్ లభించింది. రూ.15000 బాండ్, రూ.లక్ష పూచీకత్తుతో న్యాయస్థానం దీన్ని మంజూరు చేసింది. అనంతరం న్యాయమూర్తి అనుమతితో కోర్టు నుంచి కేజ్రీవాల్ వెళ్లిపోయారు. మద్యం కుంభకోణం కేసులో విచారణ నిమిత్తం కేజ్రీవాల్కు ఇప్పటి వరకు ఎనిమిదిసార్లు ఈడీ సమన్లు పంపిన విషయం తెలిసిందే. వాటిని ఆయన తిరస్కరించారు. ఈ క్రమంలోనే గత నెల ఈడీ కోర్టులో ఫిర్యాదు చేసింది. దీనిపై అప్పుడు విచారణ జరిపిన న్యాయస్థానం.. ఫిబ్రవరి 17న కోర్టుకు రావాలని ఆదేశించింది. ఆ సమయంలో అసెంబ్లీలో విశ్వాస పరీక్ష ఉన్నందున వర్చువల్గా హాజరైన సీఎం.. తదుపరి విచారణకు వ్యక్తిగతంగా హాజరవుతానని అభ్యర్థించారు. ఇందుకు అంగీకరించిన న్యాయస్థానం విచారణను వాయిదా వేసింది. ఈ అంశం కోర్టులో పెండింగ్లో ఉండగానే ఈడీ ఆయనకు మరిన్ని సమన్లు జారీ చేసింది. చివరిసారిగా మార్చి 4న విచారణకు రావాలని పిలవగా.. సీఎం గైర్హాజరయ్యారు. అయితే, విచారణను ఎదుర్కొనేందుకు తాను సిద్ధంగా ఉన్నానని ఈడీకి సమాధానం పంపారు. మార్చి 12 తర్వాత వర్చువల్గా హాజరవుతానని షరతు విధించారు. దీంతో ఈడీ మరోసారి కోర్టును ఆశ్రయించగా.. మార్చి 16వ తేదీన తప్పనిసరిగా తమ ఎదుట హాజరుకావాలని కోర్టు ఆదేశించింది. దానిలో భాగంగానే ఈ రోజు ఆయన న్యాయస్థానానికి వచ్చారు. కేజ్రీవాల్పై మోపిన అభియోగాలు బెయిల్ పొందడానికి అవకాశం ఉన్న సెక్షన్లని న్యాయమూర్తి పేర్కొన్నారు. ఈడీ చేసిన రెండు ఫిర్యాదుల్లో ఆయనకు బెయిల్ మంజూరు చేశారు. అనంతరం న్యాయమూర్తి అనుమతితో సీఎం కోర్టు నుంచి వెళ్లిపోయారు.

## ఢిల్లీ మద్యం కేసుతో తెలంగాణకు ఏం సంబంధం? ఇక్కడ ఆందోళనలు ఎందుకు చేస్తారు: కోమటిరెడ్డి

**హైదరాబాద్:** దిల్లీ మద్యం కేసుకు, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఏం సంబంధమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి ప్రశ్నించారు. కవితను ఈడీ అధికారులు అరెస్టు చేశారని తెలిపారు. ఇందుకు నిరసనగా ధర్నాలు చేసి ప్రజలను ఇబ్బందులు పెట్టడం ఎందుకన్నారు. ఇలా చేయడం ప్రజలను అవమానించడమే అన్నారు. ఓ అవినీతి కేసులో చర్యలు తీసుకుంటే ధర్నాలు చేసి ఏం సందేహం ఇవ్వబోతున్నారని అన్నారు. గతంలో చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ నిరసనలు తెలిపితే అడ్డుకున్నారని గుర్తు చేశారు. ఆనాడు ధర్నాలు అడ్డుకున్న వారే.. నేడు చేయడం విడ్డూరం. ఏపీ అంశాలపై హైదరాబాద్లో నిరసనలు ఎందుకన్నారు. కానీ ఇప్పుడు కవితను ఈడీ అరెస్టు చేస్తే రాష్ట్రంలో ఆందోళనలు ఎందుకు చేస్తున్నారు? దిల్లీలోని ఈడీ కార్యాలయం ముందు చేసుకోండి. అమాయక కార్యకర్తలను రోడ్లపైకి తీసుకుని రావద్దని కోమటిరెడ్డి మండిపడ్డారు. ఆనాడు కెటిఆర్ హైదరాబాద్లో ధర్నాలను నిరసించిన విషయాన్ని ప్రస్తావించారు. ఢిల్లీ మద్యం కేసుకు, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఏం సంబంధమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి ప్రశ్నించారు. కవితను ఈడీ అధికారులు అరెస్టు చేశారని తెలిపారు. ఇందుకు నిరసనగా ధర్నాలు చేసి ప్రజలను ఇబ్బందులు పెట్టడం ఎందుకన్నారు. గతంలో చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ నిరసనలు తెలిపితే అడ్డుకున్నారని గుర్తు చేశారు.

# కవిత అరెస్టు ఎన్నికల స్టంట్..

హైదరాబాద్: దిల్లీ మద్యం కుంభకోణం టీవీ సీరియల్లా సాగుతోందని, ఎన్నికల షెడ్యూల్కు 24 గంటల ముందు కవితను అరెస్టు చేయడం ఎలక్షన్ స్టంట్ అని సీఎం రేవంత్రెడ్డి అన్నారు. ఈ అరెస్టుతో కఠిన చర్యలు తీసుకున్నామని చెప్పి భాజపా, కవితపై వచ్చే సానుభూతితో భారాస.. ఓట్లు కొల్లగొట్టాలని చూస్తున్నాయని ఆయన ఆరోపించారు. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ను దెబ్బతీయడానికే ఈ డ్రామాలని అన్నారు. శనివారం ఇక్కడ తన నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడారు. అనంతరం విలేకరులతో చిట్చాట్లో పాల్గొన్నారు. టీవీల్లో సీరియల్స్ సంవత్సరాల కొద్దీ సాగుతుంటాయని, అవి ఎప్పుడు ముగుస్తాయో చెప్పలేమని, దిల్లీ మద్యం స్కాం టీవీ సీరియల్ మాదిరిగా కొనసాగుతూ కవిత అరెస్టుతో పతాక స్థాయికి వచ్చిందని సీఎం రేవంత్ అన్నారు. "అరెస్టు ద్వారా అవినీతిపై చర్యలు తీసుకున్నామని చెప్పి ఎన్నికల్లో ఛాంపియన్షిప్ పొందాలని భాజపా ప్రయత్నిస్తోంది. మరోపక్క సానుభూతి కోసం భారాస నేతల డ్రామాని కూడా ప్రజలు గమనిస్తున్నారు. కవిత అరెస్టును కేసీఆర్ ఎందుకు ఖండించలేదు? మోదీ ఎందుకు సమర్థించలేదు? వారి మౌనం వెనక వ్యూహం ఏమిటి? తల్లిని చంపి పిల్లను బతికించారని రాష్ట్ర ఏర్పాటును అవమానించిన మోదీకి తెలంగాణ అనే పదం మాట్లాడే అర్హత కూడా లేదు. భారాస ప్రభుత్వం గత పదేళ్లుగా పాల్పడిన అవినీతిపై కేంద్రంలోని భాజపా ప్రభుత్వం ఎందుకు ఒక్క కేసు కూడా నమోదు చేయలేదు? మా ప్రభుత్వంపై చౌకబారు విమర్శలు చేయడం మోదీ స్థాయికి తగదు.

### మా ప్రభుత్వాన్ని పడగొట్టాలనుకుంటే మీరు నిద్రలేచేలోగా మీ పక్కన ఎవరూ ఉండరు

వైబ్రెంట్ తెలంగాణ మోడల్ను దేశానికి చూపించాలని పాలన సాగిస్తున్నాం. పార్లమెంట్ ఎన్నికలు మా పరిపాలనకు రెఫరెండం. పదేళ్ల మోదీ.. కేసీఆర్ పాలన, కాంగ్రెస్ 100 రోజుల పాలన ప్రజల కళ్లముందుంది. దానిని పరిశీలించి ఈ ఎన్నికల్లో ఓటేయాలని కోరుతున్నాం. 2034 వరకూ మేం అధికారంలో ఉంటాం. 'ఎమ్మెల్యేలు వచ్చి సమస్యలను చెప్తుంటే సీఎం వింటున్నారు. ఈ స్వేచ్ఛను వదిలి మళ్లీ నిర్బంధాలను తెచ్చుకుంటామా' అని భారాస ఎమ్మెల్యేలే నాతో అంటున్నారు. వారిని చేర్చుకోవాలని మేం నిర్ణయించుకుంటే భారాసలో కేసీఆర్ కుటుంబానికి చెందిన ముగ్గురో, నలుగురో తప్ప ఇంక ఏ ఎమ్మెల్యే కూడా మిగలరు. ప్రజల తీర్పును గౌరవించి మేం పాలనపైనే దృష్టి పెట్టాం. ప్రభుత్వాన్ని పడగొట్టాలని మీరు అనుకుంటే నిలబెట్టి, గుణపాఠం చెప్తాం. ఎప్పుడు పడగొడతారో తేదీ చెప్పండి. నా కాళ్లలో కట్టె పెట్టి పడగొట్టాలని అనుకుంటే మీరు నిద్రలేచేలోగా మీ పక్కన ఎవరూ ఉండరు. నా పాలన నన్ను చేయనిస్తే ప్రతిపక్షంగా మీ పని మీరు చేసుకోవచ్చు. ఏం కావాలో వారు తేల్చుకోవాలి.

### అక్రమాలకు పాల్పడినవారిని వదిలేది లేదు

ఎన్నికల బాండ్లు కొనుగోలు చేసిన సంస్థలు.. నిధులు ఎవరికిచ్చాయనే పూర్తి వివరాలు తెలిశాక కాంగ్రెస్ మాట్లాడుతుంది. మా ప్రభుత్వమే టానిక్ మద్యం దుకాణాలపై సోదాలు చేసి రూ.వందల కోట్ల అవినీతి జరిగిందనే తీగను పట్టుకుంది. దాని వెనుక దొరలు ఎవరనే డొంకను కదిలిస్తుంది. బినామీలను అరెస్టు చేసి దాని వెనుక ఉన్న వారిని వదిలేస్తామని అనుకోవద్దు. విద్యుత్ కొనుగోళ్లు, కాళేశ్వరంపై ఇద్దరు జడ్జిలతో విచారణ చేయిస్తున్నాం. విచారణ చేయకుండా శిక్షలు వేసే విధానం మనదేశంలో లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడదు. అక్రమాలకు పాల్పడినవారిని వదిలేదు లేదు. ఆరు గ్యారంటీలను మరింత సమర్థంగా అమలు చేస్తాం. ఈ ప్రభుత్వంలో అందరినీ భాగస్వాములను చేస్తున్నాం. మార్పు మొదలైంది.. మార్పు జరుగుతోంది అని ప్రజలకు నమ్మకం కలిగిస్తున్నాం.

# మోగిన ఎన్నికల నగారా

**న్యూఢిల్లీ:** దేశంలో సార్వత్రిక ఎన్నికల నగారా మోగింది. పార్లమెట్ ఎన్నికలతో పాటు నాలుగు రాష్ట్రాల ఎన్నికల షెడ్యూల్ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. దేశవ్యాప్తంగా ఏడుదశల్లో పార్లమెంట్ ఎన్నికలు నిర్వహించబోతున్నారు. ఎన్నికల కోడ్ వెంటనే అమల్లోకి వచ్చింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్లో ఒకేరోజు ఎన్నికలు జరుగనున్నాయి. శనివారం న్యూఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేంద్ర ఎన్నికల సంఘం లోక్సభ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసింది. లోక్సభతోపాటే నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతానికి సంబంధించిన అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ను కూడా ప్రకటించింది. శనివారం మధ్యాహ్నం 3 గంటలకు భారత ముఖ్య ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్, ఎన్నికల కమిషనర్లు సుఖ్బీర్ సింగ్ సంధూ, జ్ఞానేశ్ కుమార్ ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి ఎన్నికల షెడ్యూల్ను వెల్లడించారు. లోక్సభకు మొత్తం ఏడు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. తొలిదశ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 19న నిర్వహించనున్నారు. రెండో దశ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 26న, మూడో దశ ఎన్నిలక పోలింగ్ మే 7న, నాలుగో దశ ఎన్నికల పోలింగ్ మే 13న, ఐదో దశ ఎన్నికల పోలింగ్ మే 20న, ఆరోదశ ఎన్నికల పోలింగ్ మే 25న, ఏడోదశ ఎన్నికల పోలింగ్ జూన్ 1న జరుగనున్నాయి. జూన్ 4న లోక్సభ ఎన్నికలతోపాటే వివిధ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను వెల్లడించనున్నారు. ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకే దశలో, ఒడిశాకు రెండు దశల్లో ఎన్నికలు జరుగనున్నాయి. అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల అసెంబ్లీలకు లోక్సభ తొలి దశ ఎన్నికలతోపాటు ఏప్రిల్ 19న పోలింగ్ జరగనుంది. ఆంధప్రదేశ్ అసెంబ్లీకి కూడా లోక్సభ నాలుగో దశ ఎన్నికలతోపాటు మే 13న ఒకే దశలో పోలింగ్ నిర్వహించనున్నారు. ఒడిశా రాష్ట్ర అసెంబ్లీకి లోక్సభ నాలుగు, ఐదు, ఆరు, ఏడు దశల ఎన్నికలతోపాటు నాలుగు దశల్లో మే 13న, మే 20న, మే 25, జూన్ 1న పోలింగ్ జరుగనుంది. ఇక కేవలం లోక్సభ ఎన్నికల పోలింగ్ విషయానికి వస్తే.. అరుణాచల్ ప్రదేశ్, అండమాన్




నికోబార్ దీవులు, ఆంధ్రప్రదేశ్, చండీఘర్, డామన్ దయ్యూ, ఢిల్లీ, గోవా, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, హర్యానా, కేరళ, లక్షద్వీప్, లడఖ్, మిజోరం, మేఘలాయ, నాగలాండ్, పుదుచ్చేరి, సిక్కిం, తమిళనాడు, పంజాబ్, తెలంగాణ, ఉత్తరాఖండ్లలో సింగిల్ ఫేజ్లో పోలింగ్ నిర్వహించనున్నారు. అదేవిధంగా కర్ణాటక, రాజస్థాన్, త్రిపుర, మణిపూర్లలో రెండు దశల్లో.. ఛత్తీస్గఢ్, అసోం రాష్ట్రాల్లో మూడు దశల్లో.. ఒడిశా, మధ్యప్రదేశ్, జార్ఖండ్లలో ఐదు దశల్లో.. మహారాష్ట్ర, జమ్ముకశ్మీర్లలో ఆరు దశల్లో, ఉత్తరప్రదేశ్, బీహార్, వెస్ట్ బెంగాల్లో ఏడు దశల్లో పోలింగ్ నిర్వహించనున్నారు. సార్వత్రిక ఎన్నికలతోపాటే తెలంగాణ సహా వివిధ రాష్ట్రాల్లో మొత్తం 26 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు సీఈసీ రాజీవ్కుమార్ చెప్పారు. తెలంగాణ లో కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో మరణించడంతో అసెంబ్లీ స్థానం ఖాళీ అయ్యింది. మొత్తం 543 లోక్సభ స్థానాల్లో 412 జనరల్ స్థానాలు కాగా, 84 ఎస్సీ రిజర్వ్డ్, 47 ఎస్టీ రిజర్వ్డ్ స్థానాలు ఉన్నాయని ఆయన చెప్పారు.కాగా, ఈ సాధారణ ఎన్నికల్లో మొత్తం 97 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోబోతున్నారని చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ చెప్పారు. అందులో కోటీ 82 లక్షల మంది కొత్త ఓటర్లు ఉన్నారని అన్నారు. లోక్సభ ఎన్నికల నిర్వహణ కోసం మొత్తం 12 లక్షల పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 55 లక్షల ఈవీఎంలను సిద్ధం చేసినట్లు వెల్లడించారు. ఎన్నికల విధుల్లో మొత్తం 1.5 కోట్ల మంది ఉద్యోగులు పాలుపంచుకోనున్నారని చెప్పారు. ఇకపోతే ప్రస్తుతం ఉన్న 17వ లోక్సభ కాలపరిమితి వచ్చే జూన్ 16వ తేదీతో ముగియనుంది. దాంతో కేంద్ర ఎన్నికల సంఘం లోక్సభ ఎన్నికలతో పాటు ఏపీ, ఒడిశా, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసింది. దాంతో దేశ వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందని సీఈసీ స్పష్టం చేశారు. జమ్ముకశ్మీర్లో ఇంకా ఎన్నికలు జరగాల్సి ఉందని తెలిపారు. దేశ వ్యాప్తంగా మొత్తం 7 దశలలో ఎన్నికలు జరగనుండగా.. ఏపీలో 4వ దశలో అసెంబ్లీకి, లోక్సభకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించ నున్నారు. ఏప్రిల్ 18న ఏపీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేయనున్నామని ఈసీ స్పష్టం చేసింది. అదే రోజు నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. ఏప్రిల్ 25వ తేదీ వరకు నామినేషన్లు దాఖలు చేసుకునే అవకాశం ఉంటుంది. 26వ తేదీన నామినేషన్ల పరిశీలించనున్నారు. అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహారణకు ఏప్రిల్ 29 వరకు ఛాన్స్ ఇచ్చారు. మే 13న ఎన్నికలు నిర్వహించి, జూన్ 4వ తేదీన ఓట్లు లెక్కించి ఫలితాలు ప్రకటిస్తారు. దాదాపు 12 రాష్ట్రాల్లో పురుషుల కన్నా మహిళా ఓటర్ల సంఖ్యే అధికం. దాదాపు కోటిన్నర మంది అధికారులు ఎన్నికల ప్రక్రియలో భాగం కానున్నారు. ఎన్నికల నిర్వహణ కోసం 55 లక్షల ఈవీఎమ్లు, 4 లక్షల వాహనాలు సిద్ధం చేస్తామని సీఈసీ రాజీవ్ కుమార్ స్పష్టం చేశారు. 85 ఏళ్లకు పైబడిన వృద్ధులు, 40 శాతం కన్నా ఎక్కువ వైకల్యం ఉన్నవారికి ఇంటినుంచే ఓటు అవకాశం కల్పించారు.

దేశ వ్యాప్తంగా పురుష ఓటర్లు 49.7 కోట్లు ఉండగా, మహిళా ఓటర్లు 47.1 కోట్లు ఉన్నారు. 88.4 లక్షల మంది దివ్యాంగ ఓటర్లు ఉండా, 1.85 కోట్ల మంది తొలిసారి ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ప్రతి 1,000 మంది పురుషులకు 948 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. మొత్తం ఓటర్లలో 48 వేల మంది ట్రాన్స్ జెండర్లు ఉన్నారు.

# అభ్యర్థుల జాబితా చరిత్రలో నిలిచిపోయే ఘట్టం

## 50శాతం మేరకు అభ్యర్థుల ఎంపికలో మార్పులు

## ఎస్సీ,ఎస్టీ, బిసిలకు జాబితాలో పెద్దపీట

## ఇంత ధైర్యంగా మార్పు చేయడం మాకే సాధ్యం

## అబ్యర్థుల జాబితా విడుదల సందర్భంగా సిఎం జగన్ ప్రకటన

**కడప:** వచ్చే ఎన్నికల్లో అభ్యర్థుల జాబితా చరిత్రలో నిలిచిపోయే ఘట్టం అని వైకాపా అధినేత, సిఎం జగన్ అన్నారు. రాష్ట్రంలో మహిళల కోసం ఎంతో చేశాం. వారికి ఎంతో సామాజిక న్యాయం చేసినా అది కూడా నాకు సంతృప్తిని ఇవ్వడంలేదని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి అన్నారు. రానున్న రోజుల్లో మహిళల కోసం మరిన్ని మంచి కార్యక్రమాలు చేస్తామన్నారు. ఈ స్థాయిలో మార్పులు చేయగలిగిన ధైర్యం ఎవరికీ ఉండకపోవచ్చు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఇంత ధైర్యం ఉందని, ప్రజల మీద ఆ మేరకు నమ్మకం ఉందని కూడా చెప్పడానికి సంతోషపడుతున్నాను అని అన్నారు.

ఇడుపులపాయలో వైఎస్సార్సీపీ అభ్యర్థుల ప్రకటన అనంతరం సీఎం జగన్ మాట్లాడుతూ.. ఈరోజు విడుదల చేస్తున్న ఈ జాబితాలో 25 పార్లమెంట్ స్థానాలకు, 175 అసెంబ్లీ స్థానాలకు సంబంధించిన పేర్లు ఉన్నాయన్నారు. అంతకుముందు ఇడుపులపాయలో తన తండ్రి వైఎస్ సమాధి వద్ద జగన్ ప్రార్థనలు చేశారు. ఇందులో ఒకే ఒక అనకాపల్లి ఎంపీ స్థానం ఒక్కటి పెండింగ్ పెట్టాం. మిగతావి లిస్ట్ అనౌన్స్ అయినట్లే. ఎప్పుడూ చూడని విధంగా సామాజిక న్యాయం చేశామని తెలిపారు. చేతల్లో కూడా చేసి చూపించగలిగాం దేవుడి దయతో అని చెప్పడానికి సంతోషపడుతున్నానని జగన్ పేర్కొన్నారు.

50 శాతం కచ్చితంగా నా అని సంబోధిస్తూ ఎస్సీలకు, ఎస్టీలకు, బీసీలకు, మైనార్టీలకు కచ్చితంగా అమలయ్యేలా చట్టం చేసిన ప్రభుత్వం మనది అన్నారు. మొత్తం ఈరోజు 200 స్థానాలకు గానూ 100 స్థానాలు అంటే 50 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఇచ్చాం అన్నారు. నా అని పిలుచుకుంటూ 50 శాతం సీట్లు ఏకంగా వీరికే ఇవ్వగలగడం ఇది చరిత్రలో, ఆంధ్ర రాష్ట్ర హిస్టరీలో ఎప్పుడూ కనీవినీ ఎరుగని ఘట్టంగా పేర్కొన్నారు. ఏకంగా 59 స్థానాలు బీసీలకే కేటాయింపులు చేశామన్నారు. 175 అసెంబ్లీ స్థానాలకు 48 అసెంబ్లీ స్థానాలు, 25 ఎంపీ స్థానాలకు గానూ 11 స్థానాలుబీసీలకే కేటాయింపులు జరిగింది.

మహిళలకు ఇంతకుముందుకన్నా బెటర్గా చేశాం. అయినా ఇది కూడా నాకు సంతృప్తిని కలిగించడం లేదు.

వచ్చే ఎన్నికలు వచ్చే సరికి ఇంకా వేగంగా అడుగులు వేయించే కార్యక్రమం చేస్తున్నాం. 200 స్థానాలకు 22 స్థానాలు అంటే 12 శాతం అక్కచెల్లెమ్మలకు ఇవ్వగలిగాం. లాస్ట్ టైమ్ కన్నా బెటర్గా చేశాం, 19ఇస్తే ఈసారి 24 దాకా తీసుకుపోగలిగాం. ఇది కూడా ఒక విశేషం అనే చెప్పాలి. వచ్చే ఎన్నికలు వచ్చేటప్పటికి ఇంకా పెద్ద సంఖ్యలో నంబర్లు ఇచ్చే కార్యక్రమం జరుగుతుంది. ఏకంగా 77 శాతం మంది ఎమ్మెల్యేలు, ఎంపీలు.. గ్రాడ్యుయేట్లు, ఆపై చదువులు చదివిన వారు.ఎమ్మెల్యేలకు సంబంధించి 175 మంది ఎమ్మెల్యేల కు గానూ 75 శాతం గ్రాడ్యుయేట్లు, ఆ పై చదువులు చదివిన వారిని మనం ఎంపిక చేయగలిగాం.

మైనార్టీలకు ఇంతకు ముందు 5 స్థానాలిస్తే ఇవాళ 7 స్థానాలకు పెంచగలిగాం. మొత్తం మీద 50 శాతం నా నా నా అని పిలుచుకుంటూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ఇవ్వడం చరిత్రలో నిలిచిపోతుందని చెబుతున్నా.

ఈ ఎన్నికల్లో దాదాపు 81 స్థానాల్లో ఎమ్మెల్యేల మార్పు, 18 ఎంపీ స్థానాల మార్పు జరిగింది. దాదాపుగా 50 శాతం స్థానాల్లో మార్పులు చేశాం. ఇది కూడా చరిత్రలో నిలిచిపోయే ఘట్టమే. ఈ స్థాయిలో మార్పులు చేయగలిగిన ధైర్యం ఎవరికీ ఉండకపోవచ్చేమో. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ధైర్యం ఉందని, ప్రజల మీద ఆ మేరకు నమ్మకం ఉందని కూడా చెప్పడానికి సంతోషపడుతున్నాని జగన్ వివరించారు.

మార్పు కాబడిన వారికి, టికెట్ రాని వారికి మనస్ఫూర్తిగా చెబుతున్నా. రాబోయే రోజుల్లో దేవుడి దయతో, ప్రజలందరి ఆశీస్సులతో మన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వాళ్లందరికీ సముచిత స్థానం ఇస్తూ ఏదో ఒక రూపంలో దగ్గరకు తీసుకునే కార్యక్రమం జరుగుతుందని వాళ్లందరికీ భరోసా ఇస్తున్నా. కనీవినీ ఎరుగని విప్లవాత్మక మార్పులతో ఈ ఐదు సంవత్సరాల పాలన జరిగింది. రూ.2.70 లక్షలకోట్లు నేరుగా బటన్ నొక్కడం, ఎక్కడా లంచాలు, వివక్ష లేకుండా నేరుగా అక్కచెల్లెమ్మల కుటుంబాల ఖాతాల్లోకి డబ్బులు వెళ్లి పోవడం జరిగిందని అన్నారు. రాష్ట్ర చరిత్రలో ఇది ఎప్పుడూ చూడలేదు. ఎప్పుడూ జరగని ఘట్టం. లంచాలు లేకుండా ఇవ్వడం సాధ్యమేనా? వివక్ష లేకుండా ఇవ్వగలుగుతారా? అనే పరిస్థితి నుంచి కాదు.. ఇది సాధ్యమే అని 5 సంవత్సరాల పరిపాలనలో గ్రామ స్థాయిలో గ్రామ సచివాలయాలు, 50-60 ఇళ్లకు వాలంటీర్ వ్యవస్థ తీసుకుని రావడం, వీటన్నిటి ద్వారా పారదర్శకత, లంచాలు, వివక్షకు చోటు లేని వ్యవస్థ ద్వారా రూ.2.70 లక్షల కోట్లు అక్కచె÷-లలెమ్మల కుటుంబాల ఖాతాల్లోకి వెయ్యడం అనేది దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ విషయంగా గుర్తుండిపోతుందన్నారు. ఈ ఒక్కటే కాకుండా గ్రామాలు మారాయి, గ్రామాల్లో పరిస్థితులుమారాయి,స్కూళ్లు, ఆస్పత్రులు బాగుపడ్డాయి. వ్యవసాయం బాగుపడింది. ఉమెన్ ఎంపవర్ మెంట్ జరిగింది. సామాజిక న్యాయం అన్నది మాటలకు కాదు..

మొట్టమొదటిసారిగా సాధ్యమే అని చేసి చూపించిన ప్రభుత్వంగా ఈరోజు వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం నిలబడగలిగిందని చెప్పడానికి గర్వపడుతున్నా. వీటన్నిటివల్ల ప్రస్ఫుటమైన మార్పులు ప్రతి గ్రామంలో కనిపిస్తున్నాయి. ఈ మార్పులన్నింటి వల్ల దేవుడి ఆశీస్సులతో మళ్లీ 2-3 నెలల్లో కచ్చితంగా ప్రమాణ స్వీకారం చేస్తాం. సామాజిక న్యాయం అన్నది ఇంకా గొప్ప స్థాయిలోకి తీసుకుని పోయే అడుగులు కూడా వేస్తాం అని చెబుతూ అందరితో సెలవు తీసుకుంటున్నాఅని జగన్ అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మాన ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్కు రాజకీయంగా భారీ కుదుపులు

**హైదరాబాద్:** చాపకిందనీరులా కాంగ్రెస్ వ్యవహరిస్తోంది. బిఆర్ఎస్ను దెబ్బతీయడమే లక్ష్యంగా దూసుకెళ్తోంది. కెసిఆర్ చెప్పిన పాఠాన్నే అనురిస్తోంది. నీవు చెప్పిన విద్యయే ..నీరజాక్ష అన్న చందాన నేతలను చేర్చుకుంటోంది. మెల్లగా ఒక్కరొక్కరే కాంగ్రెస్ గూటికి చేరుకుంటున్నారు. ఓవైపు ప్రభుత్వాన్ని బలోపేతం చేసుకోవడం, మరోవైపు బిఆర్ఎస్ను కూకటివేళ్లతో దెబ్బతీయడం లక్ష్యంగా సిఎం రేవంత్ రెడ్డి పావులు కదుపుతున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఆపరేషన్ ఆకర్ష్ ఫలితాన్ని ఇస్తోంది. కీలక భారాస నేతలు ఆ పార్టీని వీడి కాంగ్రెస్లో చేరనున్నారు. మరోవైపు కవిత అరెస్ట్, బిఆర్ఎస్ నేతల జంపింగ్లతో బిఆర్ఎస్ కుదేలవుతోంది. ఇందులో గులాబీ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎంపిలు, మాజీమంత్రులు, నియోజకవర్గ బాధ్యులు కూడా ఉన్నారు. శుక్రవారం సీఎం రేవంత్రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే దానం నాగేందర్ కాంగ్రెస్లో చేరడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నారు. వరంగల్ ఎంపి పసునూరి దయాకర్ చేరారు. అంతకుముందే పెద్దపల్లి ఎంపి వెంకటేశ్ నేతల పార్టీలో చేరారు. ఇలానే ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్న మాజీ మంత్రి ఒకరు హస్తం గూటికి చేరనున్నారు. లోక్సభ ఎన్నికల షెడ్యూల్ వెలువడనున్న తరుణంలో మరింతమందిని పార్టీలో చేర్చుకునేందుకు కాంగ్రెస్ అగ్రనేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. గ్రేటర్ పరిధిలో కాంగ్రెస్ కాస్త బలహీనంగా ఉందన్న విషయం మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో తేటతెల్లమైంది. ఈ లోక్సభ ఎన్నికల్లో పార్టీని బలోపేతం చేసుకోకపోతే మూల్యం చెల్లించుకోక తప్పదన్న ఉద్దేశంతో సీఎం రేవంత్ ఆదేశాలతో ఆ పార్టీ అగ్రనేతలు దృష్టి సారించారు. నగరానికి చెందిన కొందరు ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకోవడం ద్వారా కొన్ని నియోజకవర్గాల్లో పార్టీ బలోపేతం అవుతుందని కాంగ్రెస్ భావిస్తోంది. ఆపరేషన్ ఆకర్ష్లో భాగంగా ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఈనెల 18న తమ పార్టీలో చేరబోతున్నారని కాంగ్రెస్ నేతలు తెలిపారు. శుక్రవారం ఆయన సీఎంను కలిసి పార్టీలో చేరడానికి సుముఖత వ్యక్తం చేశారని తెలిసింది. దానంను సికింద్రాబాద్ ఎంపీ స్థానం నుంచి పోటీ చేయాలని కాంగ్రెస్ నేతలు కోరారు. దీనిపై తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఆయన అల్లుడు మల్కాజిగిరి ఎమ్మెల్యే రాజశేఖరరెడ్డి, తన కుమారుడు భద్రారెడ్డితో కలిసి కాంగ్రెస్లో చేరడానికి ప్రయత్నిస్తున్నారు. కాంగ్రెస్లో చేరికను మల్లారెడ్డి ఖండిస్తున్నా కొద్ది రోజుల్లోనే ఆయన చేరిక ఉంటుందని కాంగ్రెస్ అగ్రనేతలు చెబుతున్నారు. చేవెళ్ల ఎంపీ రంజిత్రెడ్డి కూడా కాంగ్రెస్లో చేరతారన్న ప్రచారం జరుగుతోంది. దీనిపై ఆయన మాట్లాడటం లేదు. మరో నలుగురు ఎమ్మెల్యేలు కూడా అదే బాటలో ఉన్నట్లు తెలిసింది. గోషామహల్ భారాస ఇంఛార్జి నందకిశోర్ వ్యాస్ శుక్రవారం పార్టీకి రాజీనామా చేశారు. ఆయన కాంగ్రెస్లో చేరే అవకాశం ఉందని తెలిసింది.

# ఎన్నికల నిబంధనలు కట్టుదిట్టంగా అమలు చేయాలి.






**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్.**

**ప్రతి జిల్లాలో ఫిర్యాదుల పరిష్కారం కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు.**

**పార్లమెంటు ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మార్గనిర్దేశం.**

**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, మార్చి 16 :**

కేంద్ర ఎన్నికల సంఘం పార్లమెంటు ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో వెంటనే ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వస్తుందని, దీనిని కట్టుదిట్టంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు శనివారం సాయంత్రం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, డీజీపీ రవిగుప్తా ఇతర రాష్ట్ర ఉన్నత స్థాయి అధికారులతో కలిసి పార్లమెంటుకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్, అదనపు కలెక్టర్ లు అంకిత్, కిరణ్ కుమార్ లతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ, భారత ఎన్నికల కమిషన్ పార్లమెంటు ఎన్నికలు - 2024 షెడ్యూల్ విడుదల చేసిందని, దీంతో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందని, 24 గంటల వ్యవధిలో ప్రతి ప్రభుత్వ భవనాలలో వివిధ రాజకీయ పార్టీలకు, నాయకులకు సంబంధించిన హోర్డింగులు, నాయకుల ఫోటోలు , వాల్ రైటింగ్స్ తొలగించాలని, 48 గంటల వ్యవధిలో పబ్లిక్ ప్రాపర్టీస్ వద్ద హోర్డింగులు, ఫ్లెక్సీలు ఫోటోలు తొలగించాలని, ప్రైవేట్ స్థలాలో ఉన్న హోర్డింగులు, ఫ్లెక్సీలు, ఫోటోలను 72 గంటల్లో తొలగించాలని ఆయన అధికారులకు ఆదేశించారు.

రాష్ట్రంలో ఉన్న వివిధ ప్రభుత్వ శాఖల వెబ్ సైట్, జిల్లా వెబ్ సైట్ లలో మంత్రుల ఫోటోలు, ముఖ్యమంత్రి ఫోటో లను తొలగించాలని అన్నారు. రాజకీయ పార్టీలు, వివిధ వర్గాలకు చెందిన ప్రజలకు ర్యాలీలు, సభల నిర్వహణకు అనుమతులు, నిబంధనల ప్రకారం ఫస్ట్ కమ్ ఫస్ట్ సర్వ్ విధానంలో జారీ చేయాలని ఆయన సూచించారు.

ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయ్యే లోపు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, కంట్రోల్ రూమ్ ఏర్పాటు, మీడియా సెంటర్ ఏర్పాటు, ఎన్నికల విధుల నిర్వహణకు సిబ్బంది శిక్షణ, తదితర కార్యక్రమాలు పూర్తి చేయాలని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ వివరాలు సమర్పించాలని అన్నారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులకు సంబంధించిన ప్రకటనలకు అనుమతి అదే రోజు అందించే విధంగా ఎంసీఎంసీ పని చేయాలని అన్నారు. శాంతి భద్రతలు కట్టుదిట్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికలకు సంబంధించి రిపోర్ట్ లు ప్రతి రోజూ సమర్పించే విధంగా జిల్లాలో వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు.

జిల్లాలో దివ్యాంగ ఓటర్లను పోలింగ్ కేంద్రాల వారిగా మ్యాపింగ్ చేసుకోవాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు , ఇతర ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఫిర్యాదులు సేకరించేందుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని సూచించారు.పోలింగ్ కేంద్రాలలో త్రాగునీరు, లైటింగ్, ర్యాంపు, నీటి సరఫరాతో కూడిన టాయిలెట్లు మొదలగు మౌలిక సదుపాయాలు కల్పించాలని, మోడల్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరించే సమయంలో నిబంధనలు పాటిస్తూ నామినేషన్ లో అన్ని అంశాలు నింపారో లేదో చెక్ చేసుకోవాలని, నింపని పక్షంలో సదరు అభ్యర్థులకు రాత పూర్వకంగా సమాచారం అందించాలని అన్నారు. ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా ఎన్నికలు జరిగేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, వివిధ శాఖలు పరస్పరం సమన్వయంతో పనిచేస్తూ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు.
వీడియో కాన్ఫరెన్స్ లో ట్రైనీ ఐపీఎస్ చైతన్య, ఆర్డీఓలు, డీసీపీ లు, ఏసీపీ లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎన్నికల నేపథ్యంలో ప్రజావాణి రద్దు.

**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, మార్చి 16**

ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్లమెంటు ఎన్నికల షెడ్యూల్ వెలువడిన దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఎన్నికల ప్రక్రియ ముగిసిన అనంతరం ప్రజావాణి కార్యక్రమం తిరిగి యధావిధిగా కొనసాగుతుందని తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కోరారు.

# నగరంలో సినీ తార రాశిఖన్నా సందడి.

## - నోవ లైఫ్ ఆసుపత్రిలో ఘనంగా వార్షికోత్సవం.



**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, మార్చి 16:**

జిల్లా కేంద్రంలోని నోవ లైఫ్ ఆసుపత్రి నాలుగవ వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ తార రాశిఖన్నా ముఖ్య అతిథిగా హాజరై సందడి చేశారు. ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులు నవీన్ మాలు మాట్లాడుతూ, ఉత్తర తెలంగాణలోనే మొట్టమొదటిగా రోబోటిక్ మోకాళ్ళ మార్పిడి చికిత్స కేంద్రాన్ని ఏర్పాటు చేసి, ఆధునిక పద్దతిలో వైద్యం అందిస్తున్నామని అన్నారు. నూతనంగా రోబోటిక్ టెక్నాలజీతో అందిస్తున్న వైద్య సేవలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. సినీ తారను వీక్షించడానికి అభిమానులు భారీగా తరలివచ్చారు..

# జహీరాబాద్‌లో కాషాయ జెండా ఎగరాలి.

## - ఎంపీ బిబి పాటిల్, ఎమ్మెల్యే వెంకట రమణ రెడ్డి పిలుపు.




**వేగుచుక్క న్యూస్, నారాయణఖేడ్, మార్చి 16:**

జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరాలనీ ఎంపీ బిబి పాటిల్, కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం
జహీరాబాద్ పార్లమెంట్ నియోజవర్గం భారతీయ జనతా పార్టీ క్రియాశీల కార్యకర్తల సమావేశం నారాయణఖేడ్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా ఎంపీ బిబి పాటిల్ , ఎమ్మెల్యే, జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బీజేపీ ఇంఛార్జి వెంకట రమణ రెడ్డి పాల్గొని, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. నియోజకవర్గం అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న బిబి పాటిల్ సేవలను ప్రజలకు వివరించాలని అన్నారు. అలాగే దేశరక్షణ కోసం కేంద్రంలో మోడీ నేతృత్వంలోనీ బీజేపీ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రావడం ఎంతో అవసరం అన్నారు. అందువల్ల బీజేపీ కార్యకర్తలు, నాయకులు సమన్వయమంతో పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు యేండల లక్ష్మి నారాయణ తో పాటు పార్లమెంట్ నియోజక పరిధిలోని బీజేపీ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.







# బిఆర్ఎస్‌కు పసునూరి దయాకర్ రాజీనామా

## కాంగ్రెస్‌లో చేరిన వరంగల్ ఎంపి

**హైదరాబాద్:** పార్లమెంట్ ఎన్నికల ముందు బీఆర్ఎస్ కు బిగ్ షాక్ తగిలింది. గులాబీ పార్టీకి ఇప్పటికే కీలక నేతలు రాజీనామా చేస్తున్నారు. బీఆర్ఎస్ నేతలు ఒక్కొక్కరుగా ఆ పార్టీని వీడుతున్నారు. ఇదే కోవలో బీఆర్ఎస్ వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్ బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి హై కమాండ్‌కు పంపించారు. శనివారం నాడు ఎంపీ పసునూరి దయాకర్ కాంగ్రెస్‌లో చేరారు. పసునూరికి కండువా కప్పి పార్టీలోకి కాంగ్రెస్ నేత మహేష్ కుమార్ గౌడ్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా దయాకర్ మాట్లాడుతూ... గత 23 ఏళ్ల నుంచి ఉద్యమంలో కార్యకర్తగా పని చేశానని తెలిపారు. రాను రాను ఉద్యమంలో మార్పులు చోటుచేసుకున్నాయని చెప్పారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు అమలు చేస్తోందని.. అందుకే ఆకర్షితుడనయ్యానని చెప్పారు. కాంగ్రెస్‌లో సామాన్య కార్యకర్తగా పనిచేస్తానని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి 30 ఏళ్ల నుంచి తనకు మిత్రుడని చెప్పారు. ఆయన ముఖ్యమంత్రి కావడం సంతోషంగా ఉందన్నారు. ప్రజల్లో కాంగ్రెస్ పార్టీపై నమ్మకం ఉందని తెలిపారు. బీఆర్ఎస్‌లో 13 ఏళ్ల నుంచి ఉన్నానని చెప్పారు. కేసీఆర్ ఉద్యమంతో సంబంధం లేని కడియం శ్రీహరి కూతురుకు ఎంపీ టికెట్ ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. వరంగల్‌లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు, ఎమ్మెల్యే కడియం శ్రీహరి పార్టీని భ్రష్టు పట్టించారని మండిపడ్డారు. ఎంపీగా తనకు ప్రోటోకాల్ ఇవ్వలేదని అన్నారు. అందరూ ఎంపీలకు ప్రోటోకాల్ ఇచ్చి తనను మాత్రం అవమానించారని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు సమాచారం లేకుండా పార్టీ మీటింగ్‌లు పెట్టారని మండిపడ్డారు. తనపై వివక్ష చూపించారని చెప్పారు. వరంగల్‌లో ఏ కార్యక్రమాలకు పోవాలన్న తాను అనుమతి తీసుకోవాలా? అని నిలదీశారు. కాంగ్రెస్‌లో స్వేచ్ఛ గల కార్యకర్తగా పనిచేస్తానని పసునూరి దయాకర్ అన్నారు.

# ప్రసారభారతి చైర్మన్‌గా నవనీత్ కుమార్

**న్యూఢిల్లీ:**గత నాలుగేళ్లుగా ఖాళీగా ఉన్న ప్రసార భారతి చైర్మన్ పదవికి రిటైర్డ్ ఐఎఎస్ అధికారి నవనీత్ కుమార్ సెహ్గల్ నియామకమయ్యారు. ఈ పదవిలో అంతకు ముందున్న ఎ. సూర్యప్రకాష్‌కు 70 ఏళు రావడంతో ఆయన పదవీకాలం 2020 ఫిబ్రవరితో ముగిసింది. ప్రసారభారతి చైర్మన్ పదవిలో ఉన్న వారి గరిష్ట వయోపరిమితి 70 ఏళ్లు. నవనీత్ కుమార్ సెహ్గల్ ను ఎంపిక చేస్తూ సెలెక్షన్ కమిటీ చేసిన సిఫార్సును రాష్ట్రపతి ఆమోదించారు. బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి మూడేళ్ల వరకు లేదా 70 ఏళు వయోపరిమితి వచ్చే వరకు ఈ పదవిలో సెహ్గల్ కొనసాగుతారు. ఈమేరకు సమాచారం, బ్రాడ్‌కాస్టింగ్ మంత్రిత్వశాఖ మార్చి 15న ఉత్తర్వులు జారీ చేసింది. ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధంకర్ నేతృత్వంలో సెలెక్షన్ ప్యానెల్ నవనీత్ కుమార్ సెహ్గల్‌ను ఎంపిక చేసింది.

# కాంగ్రెస్ పార్టీపై బిజెపి సర్జికల్ దాడి

## ఆర్థిక దాడి చేపట్టిందన్న జైరామ్ రమేశ్

**ముంబై:** లోక్‌సభ ఎన్నికలకు ముందుగా కాంగ్రెస్ పార్టీ బ్యాంకు ఖాతాలు స్తంభింప చేయడం ద్వారా బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వం 'సర్జికల్ దాడి' జరిపిందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్ శనివారం ఆరోపించారు. బిజెపి ప్రభుత్వం తద్వారా 'పన్ను ఉగ్రవాదం' ద్వారా కాంగ్రెస్‌కు 'ఆర్థిక చిక్కులు' సృష్టించిందని ఆయన ఆరోపించారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో భారత్ జోడో న్యాయ్ యాత్ర ఠాణె నుంచి ముంబయిలోకి ప్రవేశించిన సందర్భంలో విలేకరుల గోష్ఠిలో మాట్లాడిన జైరామ్ రమేష్ కేంద్ర ప్రభుత్వ 'ఒక దేశం ఒక ఎన్నిక' విధానాన్ని ఆక్షేపించారు. ప్రధాని నరేంద్ర మోడీ లక్ష్యం 'ఒక దేశం ఎన్నిక రహితం'గా మార్చడమే అని ఆయన ఆరోపించారు. భారత్‌లో ప్రజాస్వామ్యం మనుగడ సాగించగలదా అనేదే 2024లో భయం అని రమేష్ అన్నారు. ఎన్నికల బాండ్ల ద్వారా నిధులను అధికార పార్టీ అక్రమంగా సేకరిస్తున్నదని, 'విరాళం ఇవ్వు, వ్యాపారం తీసుకో' అజెండాతో బోగస్ సంస్థలను ఆ పార్టీ ఉపయోగించుకుంటున్నదని ఆయన ఆరోపించారు. 'బిజెపి ఇప్పుడు బాండ్ జనతా పార్టీ.
ఎన్నికల బాండ్ల గురించి దిగ్భ్రాం÷-రతి కలిగించే మరింత సమాచారం రాగలదు' అని ఆయన చెప్పారు. రూ. 210 కోట్ల ఆదాయపు పన్ను (ఐటి) డిమాండ్‌పై కాంగ్రెస్ ప్రధాన బ్యాంకు ఖాతాలను క్రితం వారం స్తంభింపచేశారు. 'సార్వత్రిక ఎన్నికలకు ముందు పార్టీ బ్యాంకు ఖాతాల స్తంభన ద్వారా కాంగ్రెస్‌పై బిజెపి సర్జికల్ దాడి జరిపింది. ఎన్నికలలో పోరాడేందుకు లేదా మా ఎన్నికల ప్రచారానికి సిద్ధం అయ్యేందుకు మాకు డబ్బు లేదు. క్రౌడ్ ఫండింగ్ ద్వారా సమీకరించిన డబ్బును కూడా ఉపయోగించలేము. పన్ను ఉగ్రవాదం ద్వారా కాంగ్రెస్‌కు ఆర్థికంగా వైకల్యం కలిగించారు' అని రమేష్ ఆరోపించారు.

రాహుల్ గాంధీ యాత్రలు రెండూ పార్టీ వ్యవస్థకు, దేశానికి మంచివేనని, వేలాది మంది ప్రజలు యాత్రల్లో పాల్గొన్నారని రమేష్ తెలిపారు. 'రాహుల్ గాంధీ దేశంలో 6000 కిలో మీటర్లు తిరిగారు. అది బిజెపి రూ. 6000 కోట్ల ఎన్నికల బాండ్లకు, కాంగ్రెస్ 6000 కిలో మీటర్లకు మధ్య పోటీ. ఆయన రెండవ యాత్ర జనవరి 14న ఇంఫాల్‌లో మొదలై శనివారం ముంబయిలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్మారక చిహ్నం చైత్య భూమి వద్ద ముగిసింది' అని రమేష్ చెప్పారు. యాత్రను ఒక రాజకీయ పార్టీ చేపట్టిన సైద్ధాంతిక ప్రక్రియగా రమేష్ పేర్కొన్నారు.



# విశ్వక్ సేన్‌కు తారక్ ఝలక్

సినిమా ఇండస్ట్రీలో కొంతమంది యువ హీరోలు మిగతా హీరోలతో కూడా చాలా క్లోజ్ గా ఉంటారు సినిమా ఇండస్ట్రీలో కొంతమంది యువ హీరోలు మిగతా హీరోలతో కూడా చాలా క్లోజ్ గా ఉంటారు. ఇక మరికొందరు ఫ్యాన్ బాయ్ మూమెంట్స్ కూడా షేర్ చేసుకుంటూ ఉంటారు. టాలెంటెడ్ యువ హీరో విశ్వక్ సేన్ నందమూరి హీరో జూనియర్ ఎన్టీఆర్ కు అభిమాని అని అందరికీ తెలిసిన విషయమే. విశ్వక్ సినిమా ఏది రిలీజ్ అయిన కూడా ఎన్టీఆర్ ఫ్యాన్స్ నుంచి కూడా పాజిటివ్ రియాక్షన్స్ వస్తూ ఉంటాయి. గతంలోనే చాలాసార్లు ఎన్టీఆర్ కు తాను వీర అభిమానిని అంటూ విశ్వక్ సేన్ తెలియజేశాడు. ఇక రీసెంట్ గా విశ్వక్ గామి సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. సినిమాకు మంచి టాక్ వచ్చిన విషయం తెలిసిందే. ఇక మంచు మనోజ్ ఉస్తాద్ షోలో పాల్గొన్న విశ్వక్ ఎవరికి తెలియని ఒక విషయాన్ని తెలియజేశాడు. అంతేకాకుండా అతనితో జూనియర్ ఎన్టీఆర్ కు ఉన్న బాండింగ్ గురించి కూడా అర్థమయ్యేలా చెప్పడం విశేషం. సినిమా ఇండస్ట్రీలో ఏ సెలబ్రెటీ తో పార్టీని బాగా ఎంజాయ్ చేశారని మనోజా అడిగాడు. ఇక విశ్వక్ సమాధానం ఇస్తూ.. ఒకరోజు జూనియర్ ఎన్టీఆర్ అన్నతో ఫార్మ్ హౌస్ పార్టీలో పాల్గొన్నాను. అయితే మరుసటి రోజు ఉదయమే నాకు షూటింగ్ ఉంది అని బయలుదేరడానికి లేచాను. కానీ ఎన్టీఆర్ మాత్రం కాస్త గర్జిస్తూ.. బైటో.. అసలు నాట్ అలౌడ్ అంటూ కూర్చోబెట్టారు. అది నాకు చాలా మెమొరబుల్ పార్టీ అని విశ్వక్ సేన్ తెలియజేశాడు. ఈ యువ హీరో ఆ విషయాన్ని ఎంతో సరదాగా నవ్వుతూ చెప్పడంతో వారి మధ్యలో ఉన్న అనుబంధం ఎంత స్ట్రాంగ్ గా ఉందో చెప్పవచ్చు. అలాగే విశ్వక్ కు గతంలో బాలకృష్ణ సినిమాలోఒక కీలకమైన రోల్ చేసే అవకాశం వచ్చినా చేయలేదు. ఎందుకంటే తనకు బాలయ్య గారు అంటే చాలా ఇష్టం అని మొదటిసారి ఆయనతో కలిసి నటిస్తే ఇంకాస్త ఎక్కువ టైమింగ్ ఉన్న రోల్ చేయాలని ఉన్నట్లుగా విశ్వక్ తెలిపాడు. దుబాయ్ లో మన యంగ్ హీరోలు ఇలా.. ఇక విశ్వక్ ఇటీవల వచ్చిన గామి సినిమాతో విమర్శకుల ప్రశంసలు అందుకున్నాడు. ఈ సినిమాకు మొదటి రోజే సాలిడ్ బాక్స్ ఆఫీస్ కలెక్షన్స్ వచ్చాయి. ఇక వీకెండ్ లోనే దాదాపు పెట్టిన పెట్టుబడి వెనక్కి తెచ్చిన గామి వీకెండ్ తర్వాత మరింత లాభాలను అందిస్తోంది. ఇక లైనప్ లో ఈ టాలెంటెడ్ హీరోకు మరిన్ని క్రేజీ ప్రాజెక్టులు కూడా ఉన్నాయి. ముఖ్యంగా నెక్స్ట్ అతను గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి అనే సినిమాతో రాబోతున్నాడు. ఆ సినిమా కూడా సాంగ్స్ తో టీజర్ తో పాజిటివ్ వైబ్రేషన్స్ క్రియేట్ చేసుకుంది.

# గేమ్ ఛేంజర్ ఫస్ట్ సాంగ్ రిలీజ్ అప్పుడే..



తమిళ డైరెక్టర్ శంకర్ డైరెక్షన్‌లో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ చేస్తున్న పొలిటికల్ డ్రామా 'గేమ్ ఛేంజర్'పై భారీ అంచనాలు ఉన్నాయి. అయితే చాన్నాళ్లుగా ఈ మూవీ షూటింగ్ నడుస్తూనే ఉంది. కానీ ఎలాంటి అప్‌డేట్ కూడా లేకపోవడంతో ఫ్యాన్స్ కాస్త డీలా పడిపోయారు. దీంతో చెర్రీ అభిమానులకి మ్యూజిక్ డైరెక్టర్ థమన్ ఓ అప్‌డేట్ ఇచ్చారు. రామ్ చరణ్ బర్త్ డే సందర్భంగా ఫ్యాన్స్‌కి ఫుల్ ఖుషీ ఇచ్చే న్యూస్ చెప్పారు. రామ్ చరణ్ పుట్టినరోజు నాడు 'గేమ్ ఛేంజర్' నుంచి మొదటి సింగిల్‌ను విడుదల చేస్తారంటూ సోషల్ మీడియాలో చర్చ జరుగుతుంది. దీనిపై ప్రొడక్షన్ హౌస్ నుంచి ఎలాంటి ప్రకటన రాకపోయే సరికి ఫ్యాన్స్ కాస్త డౌటు పడ్డారు. కానీ తాజాగా ఈ విషయాన్ని థమన్ కన్ఫార్మ్ చేశారు. మార్చి 27న రామ్ చరణ్ పుట్టినరోజున 'గేమ్ ఛేంజర్' ఫస్ట్ సాంగ్‌ను విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. 'సూపర్ సింగర్' ఫినాలేకి గెస్టుగా వచ్చిన థమన్ ఈ షోలోనే అప్‌డేట్ ఇచ్చారు. అయితే ఇది 'జరగండి.. జరగండి' పాటేనా లేక మరొకటా అన్నది మాత్రం క్లారిటీ ఇవ్వలేదు. ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్న ఈ సినిమా షూటింగ్ కొత్త షెడ్యూల్ త్వరలోనే వైజాగ్‌లో జరగనుంది. కియారా అద్వానీ ఇందులో హీరోయిన్‌గా నటిస్తుంది. ఎస్ జే సూర్య, శ్రీకాంత్, అంజలి, జయరామ్, నవీన్ చంద్ర వంటి నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.



# హిట్ కాంబో రిపీట్

తలపతి విజయ్ ఇటీవల పొలిటికల్ పార్టీ అనౌన్స్ చేసిన సంగతి తెలిసిందే. అంతేకాకుండా సినిమాలకి కూడా ఫుల్ స్టాప్ పెట్టేస్తున్నట్లు కూడా ప్రకటించారు. అయితే ఇప్పటికే సైన్ చేసిన ప్రాజెక్టులు మాత్రం ఫినిష్ చేస్తానన్నారు. అందులో భాగంగా వెంకట్ ప్రభు దర్శకత్వంలో 'ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్' (ది గోట్) అనే చిత్రంలో విజయ్ నటిస్తున్నారు. ఈ సినిమాలో హీరోయిన్‌గా మీనాక్షి చౌదరి నటిస్తుంది. అయితే ఈ చిత్రం గురించి తాజాగా మరో అప్‌డేట్ సోషల్ మీడియాలో తిరుగుతోంది. తాజా రూమర్స్ ప్రకారం ది గోట్ చిత్రంలో త్రిష ఓ స్పెషల్ రోల్ చేస్తున్నట్లు తెలుస్తోంది. చిన్న అతిథి పాత్రలో ఆమె కనిపించబోతున్నట్లు టాక్. అయితే ఈ విషయంపై ఇంకా అధికారిక ప్రకటన ఏం రాలేదు. ఇటీవల విజయ్ సరసన 'లియో' చిత్రంలో త్రిష నటించింది. చాలా ఏళ్ల తర్వాత మరోసారి లియోలో వీరిద్దరూ జోడి కట్టారు. ఇక ది గోట్ చిత్రాన్ని ఏజీఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై అర్చన కలపతి, కలపతి ఎస్ అఘోరం, కలపతి ఎస్ గణేష్, కలపతి ఎస్ సురేష్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో జయరామ్, స్నేహ, లైలా, యోగిబాబు, వీటీవీ గణేష్, అజ్మల్ అమీర్, మైక్ మోహన్, వైభవ్, ప్రేమి, అజయ్ రాజ్, అరవింద్ ఆకాష్ వంటి నటీనటులు యాక్ట్ చేస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం యువన్ శంకర్ రాజా సమకూరుస్తున్నారు.

తెలుగులో కూడాఇక త్రిష విషయానికొస్తే తెలుగులో విశ్వంభర సినిమాలో మెగాస్టార్ చిరంజీవి పక్కన యాక్ట్ చేస్తుంది. అలానే వెంకటేష్–అనిల్ రావిపూడి కాంబోలో రాబోతున్న మరో చిత్రంలో కూడా త్రిషను తీసుకుంటున్నట్లు సమాచారం. ఇలా ఒకప్పుడు తెలుగులో స్టార్ హెూదా అనుభవించిన త్రిష మరోసారి పెద్ద హీరోలతో ఛాన్సులు అందుకుంటుంది. ఇక తమిళ్‌లో కూడా కమల్ హాసన్ 'థగ్ లైఫ్' చిత్రంలో త్రిష హీరోయిన్‌గా నటిస్తుంది. మణిరత్నం దర్శకత్వంలో రాబోతున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇక అంతకుముందు మణిరత్నం తీసిన పొన్నియన్ సెల్వన్ సిరీస్‌లో త్రిష తన నటనతో అదరగొట్టింది. స్టార్ క్యాస్టింగ్ ఉన్న ఈ సిరీస్‌లో త్రిష మెయిన్ హైలెట్ అయింది. ఐశ్వర్య రాయ్ అందానికి గట్టి పోటీ ఇస్తూ త్రిష కనిపించిన తీరు ఫ్యాన్స్‌కి బాగా నచ్చింది. ఇలా అటు తమిళ్, ఇటు తెలుగులో మళ్లీ బిజీగా మారిపోయింది త్రిష. తెలుగులో త్రిష కోసం మిగిలిన సీనియర్ హీరోలు కూడా లైన్‌లో ఉన్నట్లు టాక్.

# కిరణ్ అబ్బవరం, రహస్య నిశ్చితార్థం..



రాజా వారు రాణి వారు రీల్ జంట.. రియల్ జంటగా మారారు. కిరణ్ అబ్బవరం, రహస్యల ఎంగేజ్మెంట్ బుధవారం నాడు ఘనంగా జరిగింది. కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల సమక్షంలో ఈ ఎంగేజ్మెంట్ వేడుకలు జరిగాయి. వీటికి సంబంధించిన ఫోటోలు నెట్టింట్లో ట్రెండ్ అవుతున్నాయి. కిరణ్ అబ్బవరం, రహస్య గోరక్‌ల ఎంగేజ్మెంట్ బుధవారం (మార్చి 13) ఘనంగా జరిగింది. రాజా వారు రాణి గారు సినిమాతో కిరణ్ అబ్బవరం, రహస్యలు తెరపైకి వచ్చారు. ఆ సినిమా ప్రయాణంలోనే మొదలైన స్నేహం ప్రేమగా మారింది. ఈ నాలుగైదేళ్లు రహస్యంగా ఈ విషయాన్ని ఉంచారు. కానీ కిరణ్ అబ్బవరం రహస్యల డేటింగ్, ప్రేమ వ్యవహారం మీద ఎప్పుడూ ఏదో ఒక రూమర్ వినిపిస్తూనే వచ్చింది. ఆ రూమర్లే ఇప్పుడు నిజం అయ్యాయి. కిరణ్ అబ్బవరం, రహస్యల ఎంగేజ్మెంట్ అంటూ రెండు మూడు రోజుల నుంచి నెట్టింట్లో వార్తలు వైరల్ అవుతూనే వచ్చాయి. బుధవారం నాడు బంధుమిత్రుల సమక్షంలో ఈ వేడుక ఉంటుందని చెప్పుకొచ్చారు. చాలా ప్రైవేట్‌గా ఈ ఈవెంట్‌ను నిర్వహిస్తున్నారని, ఎటువంటి ఆర్భాటాలకు వెళ్లడం లేదని అన్నారు. ఇక ఇప్పుడు కిరణ్ అబ్బవరం, రహస్యల ఎంగేజ్మెంట్ ఫోటోలు, వీడియోలు అయితే నెట్టింట్లో బాగానే ట్రెండ్ అవుతున్నాయి. కిరణ్ అబ్బవరం, రహస్యల పెళ్లి ఆగస్టులో ఉంటుందని సమాచారం. ఇప్పుడు ఎంగేజ్మెంట్ చేసుకున్న కిరణ్ అబ్బవరం.. ఈ లోగా తన కమిట్మెంట్లను పూర్తి చేసి, సినిమాలన్నీ కంప్లీట్ చేసి పెళ్లి పీటలపై కూర్చోనున్నాడు. ఆ తరువాత సినిమాలకు కాస్త గ్యాప్ ఇస్తాడని తెలుస్తోంది. కిరణ్ అబ్బవరం ఈ మధ్య బాక్సాఫీస్ వద్ద తన సత్తా చాటలేకపోతోన్నాడు. డిజాస్టర్లతో కిరణ్ అబ్బవరం తన అభిమానుల్ని నిరాశ పర్చుతున్నాడు. ఇప్పుడు కిరణ్ అబ్బవరం ఓ పీరియాడిక్ డ్రామాను చేస్తున్నాడన్న సంగతి తెలిసిందే.

# పూరి ఎమ్మెల్యే 'తమ్ముడు' కూడా ఇండస్ట్రీలో!

డ్యాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాధ్ ఇండస్ట్రీలో ఎదిగిన వైనం తెలిసిందే. ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా వచ్చి ఆకాశన్నందుకునే స్థాయికి ఎదిగాడు. డ్యాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాధ్ ఇండస్ట్రీలో ఎదిగిన వైనం తెలిసిందే. ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా వచ్చి ఆకాశన్నందుకునే స్థాయికి ఎదిగాడు. పూరి దర్శకుడిగా సక్సెస్ అయిన తర్వాత అతడి చిన్న తమ్ముడు సాయిరాం శంకర్ ని కూడా పరిశ్రమకి తీసుకొచ్చి హీరోని చేసాడు. అతడు హీరోగా కొన్ని సినిమాలు చేసాడు. త్వరలో వెయ్ దరువెయ్ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. అలాగే పూరి తనయుడు ఆకాష్ కూడా హీరో అయ్యాడు. ఆకాష్ హీరోగా



నిలదొక్కుకునే ప్రయత్నాల్లో ఉన్నాడు. మరి పరిశ్రమకి తీసుకొచ్చింది వీళ్లిద్దరినేనా? అంటే వీళ్లిద్దరి కంటే ముందుగా రెండవ తమ్ముడు ఉమా శంకర్ గణేష్ తీసుకొచ్చాడుట. పూరి ఇండస్ట్రీకి రాగానే అతడితో పాటు గణేష్ ని కూడా తీసుకొచ్చా డుట. కొంత కాలం పూరి వద్దనే ఉన్నాడుట. అప్పుడు గణేష్ కి 21 ఏళ్లు ఉండొచ్చు. కానీ కొంత కాలం ఉండి మళ్లీ ఊరెళ్లిపోయాడుట. అక్కడ అనుకోకుండా గ్రామ సర్పంచ్ గా పోటీ చేయాల్సి రావడంతో పోటీ చేయడం గెలవడం జరిగిందిట. అలాగని అతనికి రాజకీయాలంటే ఆసక్తి కాదని కాదు. అప్పుడలా జరిగిందని సాయిరాం శంకర్ తెలిపాడు. ఆ తర్వాత పూరి జగన్నాధ్ దర్శకుడిగా సక్సెస్ అవ్వడంతో రాజకీయాల్లో అతడి బ్యాకప్ ని చూసి టికెట్ ఇచ్చి ఎమ్మెల్యేని చేసినట్లు చెప్పుకొచ్చాడు. తమ కుటుంబం ఈరోజు ఉన్నత స్థానంలో ఉందంటే దానికి కారణం పూరి అన్నయ్యేనని సాయిరాం తెలిపాడు. తనకి సక్సెస్ లేకపోతే తమకి ఎలాంటి ఐడెంటిటీ ఉండేది కాదని...సాధారణ జీవితం ఉండేదని తెలిపాడు. సాయిరాం శంకర్ తొలి సినిమాని పూరి జగన్నాధ్ స్వీయా దర్శకత్వంలో నిర్మించిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత సాయిరాంకి ఇండస్ట్రీలో అవకాశాలొచ్చాయి. ప్రస్తుతం ఉమాశంకర్ గణేష్ వైకాపా పార్టీలో ఎమ్మెల్యేగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే.



# మళ్లీ ఇదెక్కడి ట్విస్టు

యాక్షన్ ఎంటర్టైనర్‌గా తెరకెక్కుతున్న మిరాయ్ సినిమా షూటింగ్ హనుమాన్ చిత్రం రిలీజ్ కు ముందు కొంత భాగం జరిగింది. హనుమాన్ మూవీ.. బాక్సాఫీస్ వద్ద ఎలాంటి సంచలనం సృష్టించిందో అందరికీ తెలిసిందే. రూ.25 కోట్ల బడ్జెట్ తో తెరకెక్కి రూ.300 కోట్లకుపైగా రాబట్టి లాభాల పంట పండించింది. ఇక ఈ సినిమాతో టాలీవుడ్ యంగ్ హీరో తేజ సజ్జా క్రేజ్ ఓ రేంజ్ లో పెరిగిపోయింది. ఇప్పటికే పలు చిత్రాలతో ఆకట్టుకున్న తేజ.. హనుమాన్ మూవీతో పాన్ ఇండియా స్టార్ అయిపోయారు. అయితే హనుమాన్ మూవీ తర్వాత తేజ సజ్జా కొత్త సినిమాపై టాలీవుడ్ సినీ ప్రియుల్లో మంచి ఆసక్తి నెలకొంది. మరోవైపు, హనుమాన్ తో వచ్చిన క్రేజ్ ను కంటిన్యూ చేయడానికి తేజ కూడా ఆచితూచి అడుగులేస్తున్నారు. ఇక తేజ సజ్జా ప్రస్తుతం మిరాయ్ అనే సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. హనుమాన్ మూవీ రిలీజ్ కు ముందే ఈ ప్రాజెక్ట్ కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు యంగ్ హీరో. యాక్షన్ ఎంటర్టైనర్ గా తెరకెక్కుతున్న మిరాయ్ సినిమా షూటింగ్ హనుమాన్ చిత్రం రిలీజ్ కు ముందు కొంత భాగం జరిగింది. స్టార్ హీరోలు మంచు మనోజ్, దుల్కర్ సల్మాన్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్న ఈ మూవీ కొత్త షెడ్యూల్ త్వరలో మొదలవుతుంది. ఇప్పుడు ఈ ప్రాజెక్టుకు సంబంధించిన పలు వార్తలు నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. ప్రస్తుతం ఈ సినిమా స్టోరీలో కొన్ని మార్పులు చేస్తున్నారట మేకర్స్. స్క్రిప్ట్‌లో చాలా భాగం మార్చుతున్నారట.హనుమాన్ మూవీతో తేజ సజ్జాకు వచ్చిన క్రేజ్ ను దృష్టిలో పెట్టుకుని మేకర్స్ ఈ నిర్ణయం తీసుకున్నారట. గోవాలో మిరాయ్ టోటల్ స్క్రిప్ట్ కు మరమ్మతులు చేస్తున్నారట. కొత్తగా భారీ యాక్షన్ సీక్వెన్స్ ను యాడ్ చేస్తున్నారట. ఇప్పటికే షూట్ చేసిన సీన్లను కూడా రీషూట్ చేయనున్నారట. దీనిపై ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. కానీ ఇదే జరుగుతుందని సినీ వర్గాల్లో జోరుగా వినిపిస్తోంది. మిరాయ్ మూవీలో తేజ సజ్జా సరసన ఇంకా ఎవరు నటించనున్నారో ఫిక్స్ కాలేదని తెలుస్తోంది. విలన్ గా మంచు మనోజ్ అలరించనున్నారు. మరో లీడ్ రోల్ లో దుల్కర్ సల్మాన్ సందడి చేయనున్నారు. రూ.40 కోట్ల భారీ బడ్జెట్‌తో పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తుండగా.. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్నారు. ఇక ఈ మూవీ తర్వాత జై హనుమాన్ షూటింగ్ లో తేజ సజ్జా పాల్గొనున్నట్లు సమాచారం.



# ముచ్చటగా మూడోసారి జోడీగా

స్టార్ హీరోయిన్ పూజా హెగ్డే హిట్ చూసి చాలా కాలమే అయిపోయింది. ఎందుకంటే వరుసగా రాధేశ్యామ్, బీస్ట్, ఆచార్య, కిసీకా భాయ్ కిసీకా జాన్ ఇలా పూజా చేసిన ప్రతి సినిమా బాక్సాఫీస్ దగ్గర డిజాస్టర్‌గా నిలిచింది. 2020లో త్రివిక్రమ్–అల్లు అర్జున్ కాంబోలో వచ్చిన 'అల వైకుంఠపురంలో' సినిమానే పూజాకి చివరి హిట్. దీంతో ఈ బ్యూటీకి ఆఫర్లు కూడా తగ్గిపోయాయి. అయితే తాజాగా ఎక్కడ చివరి హిట్ చూసిందో మళ్లీ అక్కడే మొదలుపెట్టే పనిలో పడింది పూజా. కాస్త లేటు అయినా సరే ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌తో మరోసారి జతకట్టే ఛాన్స్ కొట్టేసిందట పూజా. అల్లు అర్జున్ ప్రస్తుతం సుకుమార్ తీస్తున్న 'పుష్ప ది రూల్' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. ఈ మూవీని ఆగస్ట్ 15న రిలీజ్ చేయబోతున్నారు. ఇది పూర్తయిన వెంటనే బన్నీ చేతిలో మూడు ప్రాజెక్టులు ఉన్నాయి. త్రివిక్రమ్, సందీప్ రెడ్డి వంగా, బోయపాటి శీనులతో సినిమాలు చేసేందుకు అల్లు అర్జున్ ఎప్పుడో ఫిక్స్ అయ్యారు. అయితే స్టార్ డైరెక్టర్ అట్లీతో కూడా అల్లు అర్జున్ ఒక మూవీ చేయబోతున్నట్లు రూమర్స్ వచ్చాయి. దీనిపై అట్లీ కూడా రియాక్ట్ అయ్యారు. ప్రస్తుతం బన్నీ ఆలోచన ప్రకారం అట్లీతోనే మొదటగా సినిమా చేస్తారని టాక్ నడుస్తోంది. ఎందుకంటే అట్లీ పాన్ ఇండియా లెవల్లో 'జవాన్'తో బంపర్ హిట్ కొట్టేశారు. దీంతో బన్నీ కూడా అదే రేంజ్‌లో పాన్ ఇండియా మూవీ చేయాలని చూస్తున్నారు. కనుక అట్లీ సినిమాతోనే ఇది సెట్ అవుతుందని అనుకుంటున్నారట.

అయితే ఈ మూవీకి అనిరుధ్ సంగీతం అందించనుండగా పూజా హెగ్డే హీరోయిన్‌గా నటించనున్నట్లు సమాచారం. గతంలో అల్లు అర్జున్‌తో డీజే, అలవైకుంఠపురములో సినిమాలు చేసింది పూజా. మరి ప్రస్తుతం వైరల్ అవుతున్న ఈ రూమర్ నిజమైతే బన్నీతో ముచ్చటగా హ్యాట్రిక్ సినిమా చేస్తుందన్నమాట. అన్నీ వర్కవుట్ అయితే పూజా బన్నీతో బంపర్ ఆఫర్ కొట్టేసినట్లేనంటూ ఫ్యాన్స్ అంటున్నారు. అతి త్వరలోనే అట్లీ–బన్నీ సినిమాపై అనౌన్స్‌మెంట్ రాబోతుందట. పుష్ప 2

ఇక బన్నీ విషయానికొస్తే ప్రస్తుతం పుష్ప 2 రిలీజ్ కోసం ఎదురుచూస్తున్నారు. రష్మిక మందున ఇందులో హీరోయిన్‌గా నటిస్తుంది. ఈ మూవీలో ఫహాద్ ఫాజిల్, జగపతిబాబు, అనసూయ, రావు రమేష్, ధనుంజయ వంటి నటీనటులు కీలకపాత్రలు పోషిస్తున్నారు.

# వెంకటేష్ రెండవ కుమార్తె పెళ్లి

ఆ తర్వాత పెళ్లి తేది విషయాలేవి మీడియాకి లీక్ అవ్వలేదు. తాజాగా మార్చి 15న పెళ్లి తేదీగా నిశ్చయిం చినట్లు తెలుస్తోంది. దగ్గుబాటి ఇంట పెళ్లి భాజాలు మ్రోగుతున్నాయా? వెంకటేష్ రెండవ కుమార్తె హయవాహిని వివాహం తేదీ ఫిక్సైందా? అంటే అవుననే తెలుస్తోంది. గత ఏడాది అక్టోబర్ లో విజయవాడకు చెందిన వ్యక్తితో హయ వాహిని నిశ్చితార్థం జరిగిన సంగతి తెలిసిందే. ఆ వేడుకకు టాలీవుడ్ నుంచి చిరంజీవి..మహేష్ కూడా హాజరయ్యారు. ఆ వేడుక ఎంతో నిరాడంబరంగా జరిగింది. కుటుంబ సభ్యులు.. సన్నిహితులు..స్నేహితుల సమక్షంలో ఆవేడుక జరిగింది. ఆ తర్వాత పెళ్లి తేది విషయాలేవి మీడియాకి లీక్ అవ్వలేదు. తాజాగా మార్చి 15న పెళ్లి తేదీగా నిశ్చయిం చినట్లు తెలుస్తోంది. అంటే రేపే వివాహం జరుగుతుందని తెలుస్తుంది. హైదరాబాద్ లో ఈ వివాహం జరుగుతుంది. అయితే ఈ విషయాలేవి ఇంతవరకూ మీడియాలో ఎక్కడా లీక్ కాలేదు. ఇప్పటికే మెహందీ..సంగీత్ వంటి కార్యక్రమాలు కూడా షురూ అయినట్లు తెలుస్తోంది. రామానాయుడు స్టూడియోలోనే అన్ని రకాల ఏర్పాట్లతో పెళ్లి వేడుకలు జరుగుతున్నాయి. ఇందులో కుటుంబ సభ్యులు.. స్నేహితులు..సన్నిహితులు మాత్రమే పాల్గొన్నారు. గట్టి భద్రత మధ్య వేడుకలు జరుగుతున్నాయి. మీడియాకి ఆహ్వానం లేనట్లు తెలుస్తోంది.



వెంకటేష్ ఇంట పెళ్లి అంటే హడావుడి ఉంటుంది. సెలబ్రిటీలు కూడా పెద్దగా ఎవరూ ఉండరు. ఆ కుటుంబానికి బాగా కావాల్సిన వారు తప్ప ఇంకెవ్వరు కనిపించరు. అలాగే మీడియాలో ఎలాంటి ప్రచారం హడావుడి కూడా ఉండదు. ఇలాంటి ప్రచారాలకు ఆ కుటుంబం దూరంగా ఉంటుంది. పైగా కుమార్తెలు కూడా సినిమా రంగంలో లేకపోవడంతో తొలి నుంచి ఈ రకమైన ఆర్భాటాలకు దూరంగానే ఉన్నారు.